

8వ నివేదిక ఆగస్టు 22, 2026

# సోఫియాకు ఇష్టమైన పుస్తకం

**మరియా – బల్గేరియా**

**సంపాదకుని సందేశం:** ఈ వారం మిషన్ కథ బల్గేరియాలోని సోఫియాలో ఉన్న 'కలర్‌ఫుల్ హోప్' అనే సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ కిండర్ గార్టెన్ గురించినది.

ఈ త్రిమాసం యొక్క పదమూడవ సబ్బాతు కానుకలను క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ కానుకలు అని కూడా పిలుస్తారు. ఈ కానుకలతో కొంత భాగం 'కలర్‌ఫుల్ హోప్' అనే సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ కిండర్ గార్టెన్ కొరకు వినియోగించబడును.

బల్గేరియాలో నివసించే సోఫియా అనే రెండు సంవత్సరాల బాలిక తెలివైనది,మరియు అన్నీ గమనిస్తూఉండేది . ఆమె తల్లిదండ్రులకు మతంపై ఆసక్తి లేకపోవడం వల్ల, దేవుని గురించి వారి ఇంట్లో ఆమె ఎప్పుడూ వినలేదు.కానీ, బల్గేరియా రాజధానియైన సోఫియాలో ఉన్న సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ కిండర్ గార్టెన్‌గా గురించిన మంచి విషయాలను సోఫియా తల్లిదండ్రులు విన్నారు. తప్పకుండా సోఫియాను అక్కడే చేర్చాలని వారు నిశ్చయించుకున్నారు.

కిండర్ గార్టెన్‌లో ప్రతి ఉదయం తాను వినే బైబిల్ కథలను సోఫియా చాలా ఇష్టపడేది. ఆమె ఆ కథలను అర్థం చేసుకుని, వాటిలో చాలాకథలను త్వరగానే కంఠస్థం చేసింది. సోఫియాకు మూడు సంవత్సరాలు వచ్చేసరికి, ఆమె బైబిల్ కథలను అర్థం చేసుకొనగలిగింది. ఒక రోజు, ఉపాధ్యాయురాలు సంసోను కథను చదివి, దుర్మార్గులైన ఫిలిష్తీయులు సంసోనును ఎలా పట్టుకొని చెరసాలలో వేశారో వివరించారు.

"ఓ, ఫిలిష్తీయులా!, గొల్యాతు ఫిలిష్తీయుల నుండే వచ్చాడు."అని సోఫియా చెప్పింది. అవును ఆమె చెప్పింది నిజమే! సంసోనును పట్టుకున్న ఫిలిష్తీయులు, తరువాత సౌలు మరియు దావీదు రాజుల కాలంలో ఫిలిష్తీయుడైన గొల్యాతు అనే మహాకాయుడిని సౌలుతో యుద్ధం చేయడానికి పంపబడ్డాడు. సోఫియా

యొక్క ఈ పరిశీలన ఆమె ఉపాధ్యాయురాలిని ఆశ్చర్యపరిచింది. ఆమె నిజంగా ఒక అద్భుతమైన చిన్నారి.

ఒక రోజు, సోఫియా తల్లి, సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ సబ్బాతు బడి పాఠాలకు సంబంధించిన పిల్లల పుస్తకాన్ని సోఫియా చూస్తున్న ఫోటోను ఉపాధ్యాయురాలికి పంపింది. ఆ పుస్తకాన్ని తాను ఆ కుటుంబానికి ఇవ్వనందున ఉపాధ్యాయురాలు ఆశ్చర్యపోయారు. "మీకు ఆ పుస్తకం ఎక్కడ దొరికింది?" అని ఉపాధ్యాయురాలు అడిగారు. ఒక షాపింగ్ సెంటర్లో ఎవరో ఒక తెలియని వ్యక్తి సోఫియాకు ఆ పుస్తకాన్ని ఇచ్చాడని తెలిసింది. సోఫియాకు సబ్బాతు బడి పాఠాల పుస్తకం అంటే చాలా ఇష్టం. కానీ కిండర్గార్టెన్లో టీచర్ ఆమెకు బహుమతిగా ఇచ్చిన పిల్లల బైబిల్ ఆమెకు అన్నిటికంటే ఎక్కువ ఇష్టమైన పుస్తకం. ఆమె ఆ బైబిల్ను ఇంటికి తీసుకువెళ్ళి, ప్రతిరోజూ అందులోని రంగురంగుల చిత్రాలను చూసేది. ఆ పుస్తకపు పేజీలను తిరగేస్తుండగా, కిండర్ గార్టెన్లో తాను విన్న బైబిల్ కథలన్నీ ఆమెకు గుర్తుకొచ్చేవి.

అలా ఉండగా ఒక రోజు, కిండర్ గార్టెన్లో ఉన్న ఎరుపు రంగులో ఉన్న మరొక బైబిల్ను సోఫియా పట్టుకుని తిరగడం టీచర్ గమనించారు. ఆమె ఆ రోజంతా ఆ పుస్తకాన్ని తనతోనే ఉంచుకుంది. చివరికి, టీచర్ "నువ్వు ఈ బైబిల్ను ఎక్కడికి వెళ్ళినా ఎందుకు మోసుకు తిరుగుతున్నావు?"అని సోఫియాను అడిగారు:

"ఇది నాకు చాలా ఇష్టమైన పుస్తకం," "ఇది మా ఇంట్లో లేదు. ఇప్పుడు నేను అమ్మమ్మ ఇంటికి వెళ్ళాలి, ఈ పుస్తకాన్ని ఇక్కడ విడిచి పెట్టి వెళ్ళాలంటే నాకు బాధగా ఉంది" అని సోఫియా చెప్పింది.

సోఫియా మాటలకు ఆ ఉపాధ్యాయురాలు ఆశ్చర్యపోయింది. సోఫియాకు తన ఇంట్లో ఉన్న చిన్న పిల్లల బైబిల్ అంటే ఎంత ఇష్టమో ఆమెకు తెలుసు. మరి ఎరుపు రంగులో ఉన్న ఈ చిన్న బైబిల్లో అక్షరాలు చాలా చిన్నగా ఉన్నాయి, పైగా చిన్న పిల్లల బైబిల్లో ఉన్నంత అందమైన చిత్రాలు అందులో లేవు. కానీ ఆ రోజు

మాత్రం, ఎరుపు రంగులో ఉన్న ఆ చిన్న బైబిలే తనకు చాలా ఇష్టమైనదని దానిని వదిలి ఉండటానికి సోఫియా అస్సలు ఇష్టపడలేదు.

ఆ మధ్యాహ్నం సోఫియా కిండర్ గార్టెన్ నుండి ఇంటికి వెళ్ళే సమయంలో, ఆ ఉపాధ్యాయురాలు ఆ చిన్న ఎర్రటి బైబిల్‌ను ఆమెకు బహుమతిగా ఇచ్చింది. సోఫియా ఎంతో సంతోషించింది. ఆమె దానిని ఎంతో సంతోషంతో ఇంటికి తీసుకువెళ్లింది, ఆ వారాంతంలో తన అమ్మమ్మ ఇంటికి కూడా తీసుకువెళ్లింది.

" ఆధ్యాత్మికంగా సోఫియా ఎదుగుదల ఎలా ఉంటుందో చూడటానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను, దేవునితో ఆమెకు చాలా సన్నిహితమైన అనుబంధం ఉంది. ఈ రోజు, మా ఉదయకాల ప్రార్థన సమయంలో, ఆమె మా నగరం కోసం మరియు మా కిండర్ గార్టెన్‌లో ఉన్న మొక్కల కోసం ప్రార్థించింది." అని ఆమె ఉపాధ్యాయురాలు మరియా అన్నారు.

ఈ త్రిమాసం యొక్క 13వ సబ్బాతు కానుకలలో కొంత భాగం, బల్గేరియా ముఖ్యపట్టణమైన సోఫియాలో నున్న 'కలర్ ఫుల్ హోప్' అనే సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ కిండర్ గార్టెన్ పాఠశాల ఒక అద్దె భవనం నుండి, సొంత భవనంలోకి మారడానికి వినియోగించబడును. ఈ పాఠశాలకు హాజరయ్యే పిల్లలలో సగం మందికి పైగా, సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ సంఘానికి చెందని కుటుంబాల నుండి వచ్చినవారే. వీరిలో కొందరు దేవునిపై విశ్వాసం కూడా లేనివారు. బల్గేరియాలో చేపట్టిన ఈ జీవితాలను మార్చే ప్రాజెక్టుకు ధారాళముగా మీరు సమర్పిస్తున్న కానుకలకై మీకు మా కృతజ్ఞతలు.